సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి















గురువారం 31 అక్టోబర్ 2024


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు .....

# సముచిత స్థానం కోసమే బీసీ కమిషన్ ఏర్పాటు

## నిరంజన్ బీసీ కమిషన్ చైర్మన్

- సంగారెడ్డి కలెక్టరేట్లో బీసీ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై కుల సంఘాల నాయకులతో బహిరంగ విచారణ.
- బీసీల అభివృద్ధి కోసం కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుంది.
- స్థానిక సంస్థల లో బీసీలకు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ల కోసమే కమిషన్ ఏర్పాటు...

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు


మిగతా 5లో




# సామాజిక మరియు ఆర్థిక సర్వే ఎన్యూమరేటర్లుకు, సూపర్వైజర్లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు

- వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి
- సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు
- స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే ఎన్యూమరేటర్లుకు
- శిక్షణ కార్యక్రమాలుపరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- సర్వే సమర్థవంత నిర్వహణకు తగు ఆదేశాలు జారీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మిగతా 4లో




## బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే సమగ్ర సర్వే కు సహకరించాలి

: నిరంజన్, బీసీ కమిషన్ చైర్మన్




మిగతా 2లో





# బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే సమగ్ర సర్వే కు సహకరించాలి

## : నిరంజన్, బీసీ కమిషన్ చైర్మన్

**- బహిరంగ విచారణ ప్రశాంతంగా జరిగినందుకు కలెక్టర్ ను అభినందించిన బిసి కమిషన్ చైర్మన్. - వచ్చే నెల ఆరు నుండి చేపట్టనున్న కుల గణన కు ప్రతి ఒక్కరు సహకరించాలి. - వచ్చే నెల 13 వరకు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ బహిరంగ విచారణలు. - బిసి కులాల పేరుతో అవమానిస్తే బీసీ అట్రాసిటీ యాక్ట్ తీసుకోరావడానికి ప్రభుత్వానికి నివేదిక.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ ఉమ్మడి జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బుధవారం జరిగిన బిసి కమిషన్ బహిరంగ విచారణ ప్రశాంత వాతావరణం లో జరిగింది. బహిరంగ విచారణ ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు కమిషన్ చైర్మన్ నిరంజన్ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని అభినందించారు. బీసీలు రాజకీయ ఆర్థికంగా ఎదగాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే కు సహకరించాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా బీసీ కమిషన్ బహిరంగ విచారణ బీసీ కమిషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాజిక,విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై వచ్చే నెల 6 నుండి జరిగే ఇంటింటి సర్వే యజ్ఞం లా నిర్వహించాలి.

వచ్చేనెల 13 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిషన్ విచారణ జరుగుతుంది అన్నారు. వెనుకబడిన తరగతుల కమిషన్ విచారణకు అన్ని జిల్లాలు కలెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాలి అన్నారు. ఈరోజు జరిగిన విచారణకు 96 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇంటింటి సర్వే కి అందరూ సహకరించాలని అన్నారు .కలెక్టర్లకు పని ఒత్తిడి ఎక్కువ గా వున్నా కమిషన్ విచారణ లో ప్రజల నుండి కుల సంఘాల నుండి వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారని వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కలెక్టర్ ను అభినందించారు . ఇంటింటి సర్వే చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ఎమ్యూనేటర్లు చేసే ఇంటింటి సర్వే ను జిల్లా కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలి అని సూచించారు. ఇంటింటికి ఎమ్యూనేటర్లు వచ్చినపుడు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు రాజకీయపరంగా ఆర్థిక పరంగా సామాజిక పరంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే అందరూ సమగ్ర సర్వేలో ఉన్న కులం, విద్యా అర్హతలన్నీ తెలపాలన్నారు. ఇంటింటి సర్వే కి బీసీ కుల సంఘాలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. సమాజంలో ఉన్న బీసీ లెక్క తేలితే రాబోయే రోజులు అన్ని మంచి రోజులే అని చైర్మన్ అన్నారు. అన్ని బీసీ కుల సంఘాలు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు . వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉమ్మడి జిల్లా లలో జరిగే బి సి కులాల బహిరంగ విచారణకు జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాలి అన్నారు. చాలా సమస్యలు తమ దృష్టికి



వచ్చాయని తెలిపారు . తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్లను జనాభా దామాషా పై వచ్చేనెల 13 వరకు జరుగుతుంది అన్నారు. కొన్ని బి సి కులాల వారి పేర్లతో అవమానిస్తున్నారని, పేర్లను మార్పు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పింస్తామని తెలిపారు. బీసీ కులాలను కులాల పేరుతో అవమానిస్తే బీసీ అట్రాసిటీ ఆక్ట్ తీసుకు వచ్చేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఏం. నగేష్, మహ్మద్ హామీద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విజన్ కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రోహిత్

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాస్టర్ ప్లాన్ ను అందజేత - పంచాయితీరాజ్ శాఖ నుండి నిధులను మంజూరు చేయించండి - మెదక్ పట్టణ సుందీకరణకు నిధులు కేటాయించండి - నూతన పిజి కళాశాలకు అనుమతులు ఇప్పించండి - మెదక్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కు విజ్ఞప్తి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ వినతులపై స్పందించిన ముఖ్యమంత్రి**

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ ...మెదక్ ప్రాంత అభివృద్ధికై నూతన విజన్ కు శ్రీకారం చుట్టడమే కాకుండా... పలు శాఖల ద్వారా జరిగే అభివృద్ధిపై... ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్ ను కేటాయించాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ బుధవారం హైద్రాబాద్ లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సంక్షేమ అభివృద్ధి కొరకు అవసరమయ్యే నిధులను కేటాయించాలని వినతి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో దాదాపు ముప్పై నిమిషాల పాటు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోతున్న తరుణంలో ట్రాఫిక్ ను నియంత్రించేందుకు నూతనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా హావేళిఘణపూర్, నిజాంపేట, మెదక్ రూరల్ తో పాటు పాపన్నపేట మండలంలో నూతనంగా పోలీస్ స్టేషన్ బంగ్లాలను మంజూరు చేయాలని, అంతే కాకుండా మెదక్ ప్రాంతం నుండి సిద్దిపేటకు తరలివెళ్ళిన డ్రగ్స్ అండ్



కెమిస్ట్రి కార్యాలయానికి తిరిగి మెదక్ ప్రాంతానికి తరలించాలని ఆయన అన్నారు. అదే విధంగా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి కొరకు, కోంటూర్ చెరువు సుందీరకరణ కోసం, పోచారం అభయారణ్యం, మినిట్యాంక్ బండ్ తో పాటు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా, వరకు.

## బిసి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో

### రిజర్వేషన్లు కల్పించాలి

సంగారెడ్డి మెజార్ న్యూస్..సంగారెడ్డి– బిసిల కు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సంగారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కలక్టరేట్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులకు వినతి పత్రాన్ని అందజేసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, దళిత ఇండియన్ ఛాంబర్ కామర్స్ ఇండస్ట్రీ తలలోనే బిసి ఇండస్ట్రీ బిక్కి ని ఏర్పాటు చేయాలి.



పారిశ్రామిక పాలసిలో మరియు ఐటీ సెక్టార్ లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి. బిసిలపై విధించిన క్రిమిలేయర్ ను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్య, విద్యార్థి నాయకుడు అఖిల్, శ్రీను, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి




మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా ప్రజలందరికి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ విశిష్టత అన్నారు. ప్రజలందరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగాఉంటా : సునితాలక్ష్మారెడ్డి



కుల్చారం: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని నర్సాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి అన్నారు కుల్చారం గ్రామానికి చెందిన శేఖర్ (చైన్ బ్లాక్)గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు భవనం పై నుండి కిందపడి మృతి చెందడం జరిగింది మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి వుండటం వలన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూ రైంది. కాక బీ ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ కు నామినీగా భార్య పద్మ వుండగా మృతుని భార్యకి 2,00000 రెండు లక్షల రూపాయల ఇన్సురెన్స్ చెక్కు ను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో అందించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు కరంట్ రాజాగౌడ్, చెన్నయ్య,ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు,గ్యాస్ కృష్ణ , పాంద్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు దీపావళి వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో సెయింట్ జోసఫ్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిస్టర్ షాలిని పాఠశాలలోని చిన్నారులతో కలిసి కాకర్స్ కాల్చి పండుగ ఉత్సహాన్ని నింపారు.పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు : చిన్నారెడ్డిని కలిసిన సీపీఐ నాయకుడు



చేర్యాల మేజర్ న్యూస్ : అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి జిల్లెల్ల చిన్నారెడ్డిని బుధవారం గాంధీభవన్ లో సీపీఐ చేర్యాల మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతం ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా, 25 గ్రామాలతో పెద్ద మండలంగా ఉండేదని నేడు వీటన్నిటిని కోల్పోయి అస్తిత్వాన్ని కోల్పోయిందన్నారు. ప్రజలు వివిధ రకాల పనుల కోసం జనగామ, సిద్దిపేట, భువనగిరి, హుస్నాబాద్, గజ్వేల్, సంగారెడ్డి, ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత 8 సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రెవెన్యూ డివిజన్ ఇవ్వలేకపోయిందని ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడం కోసం ఈ ప్రాంతానికి పూర్వ వైభవం రావాలంటే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి నియోజకవర్గం కేంద్రాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. దీనిపై చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు భాస్కర్ రెడ్డి

# ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామ శివారులోని గోపాల చెరువులో ప్రమాదవశాత్తు వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.. పేట ఏఎస్ఐ విటల్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేట కు చెందిన నాందే డ్. సునీల్ కుమార్.. అతని స్నేహితుడు చంద్రశేఖర్ ఇరువురు మంగళవారం సాయంత్రం కమలాపూర్ గోపాల చెరువు చివరన చెట్టు కింద కూర్చొని మద్యం సేవించడంతో పాటు చిన్నపాటి విందు చేసుకున్నారు.. అనంతరం చెరువులో మద్యం మత్తులో ఈతకు దిగారు.. నాందేడ్ సునీల్ కుమార్ మత్తులో ఉండడంతో ప్రమాదవశాత్తు చెరువులోనే మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.. బుధవారం పోలీసులు గజఈతగాళ్లతో చెరువులో గాలించగా సునీల్ కుమార్ మృతదేహం లభించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.. మృతుడి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని సాధించేంతవరకు లీగల్ పోరాటాన్ని కొనసాగిస్తాం

## సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు తుల్జా భవాని రెడ్డి , ఇతని అనుచరుల పై మరియు వీరికి సహకరించిన ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్, ఇరిగేషన్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులపై, పెద్ద చెరువు సుందరీకరణ కు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసి ఇతర పనులకు డైవర్ట్ చేసిన అధికారులపై తెలంగాణ లోకాయుక్త హైదరాబాద్ కోర్టులో సిపిఎం చేర్యాల మండల కార్యకర్తలు కేసు వేసిన దృష్ట్యా బుధవారం రోజున హైదరాబాద్ లోకాయుక్త కోర్టు కు సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కమిటీ సభ్యుడు బోయిని మల్లేశం వెళ్లడం జరిగింది. ఈ కేసు విచారణలో భాగంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈరోజులోకాయుక్త కోర్టు కు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ పెద్ద చెరువు ముత్తడి స్థలాన్ని పూర్వము నుండి ముత్తడి నీటి పరివాహక ప్రదేశంగా బఫర్ జోన్ గా ఉన్న ఈ స్థలాన్ని మత్తడి నీటీ ప్రవాహం లేనప్పుడు చేర్యాల ప్రజలు, ప్రజా అవసరాల కోసం, మరియు పశువుల సంతగా వాడుకున్నారని అదే రకంగా ఈ స్థలాన్ని చేర్యాల



మున్సిపాలిటీకి ప్రజల అవసరార్థం వదిలివేయాలని ఇది జరిగేంత వరకు సిపిఎం చేర్యాల మండల కమిటీ, టౌన్ కమిటీ పట్టు వదలని విక్రమార్కుడిలా సాధించేంతవరకు లీగల్ పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ పోరాటంలో చేర్యాల ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన తో పాటు మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ క్రాస్ రోడ్ వద్ద బుధవారం చోటుచేసుకుంది.. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి పేట ఏఎస్ఐ విటల్.. పోలీస్ సిబ్బంది చేరుకొని వివరాలు సేకరించారు.. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రేగోడు మండలం పెద్ద తండాకు చెందిన మెగావత్ రమేష్.. బాచేపల్లి తండాకు చెందిన సురేష్ లు పెద్ద శంకరంపేట నుండి రేగోడు కు బైక్ పై వెళ్తుండగా మల్కాపూర్ చౌరస్తాలో బైక్ అదుపుతప్పి ముందుగా ఉన్న ఇనుప మెట్లను ఢీ కొట్టారు.. దీంతో రేగోడు మండలం పెద్ద తండాకు చెందిన మెగావత్ రమేష్ (46) అక్కడికక్కడే మృతి చెందాడు.. బాచేపల్లి కి చెందిన సురేష్ కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కోపరేటివ్ చైర్మన్, తహసిల్దార్ కృష్ణ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి

పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గ్రామాల రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి అధిక లాభాలు పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు బుధవారం నాడు మండల పరిధిలోని. గొంగులూరు. ఈ సోజిపేట. మిన్పూర్ .ముద్దాయి పేట గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరువాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు ప్రతి రైతు తమ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు రైతులు పండించిన ప్రతి గింజను కొనేందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు కావున రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ,



అంజయ్య, లక్ష్మారెడ్డి ,గోవర్ధన్, మిన్పూర్ మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, బోయిని శ్రీనివాస్, ఆత్మారి రవీందర్, వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమ్ము విజయ్



కొండపాక మేజర్ న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండమీది ఎల్లయ్య కుటుంబాన్ని ఎసి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ పరామర్శించారు మండల పరిధిలోని రుద్ర గ్రామానికి చెందిన ఎల్లయ్య కొద్దిరోజులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి సోదరుడు మల్లేశం కు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పటికీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి అండగా నిలబడి ఆదుకుంటారని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్ డి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర భాను ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రవీందర్ యాదగిరి కిషన్ బాలరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గీతంలో ఉత్సాహభరితంగా 'రాష్ట్రీయ ఏక్తా దివస్'

పటాన్ చెరు మేజర్ న్యూస్...గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లు బుధవారం సంయుక్తంగా 'జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని' ఉత్సాహభరితంగా నిర్వహించాయి. భారతదేశ ఏకీకరణ కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గీతం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘననివాళులు అర్పించి, జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఐక్యతా స్ఫూర్తికి అనుగుణంగా, విద్యార్థులు తమ సమష్టి బలాన్ని, సంఘటిత సమాజాన్ని పెంపొందించే అంకితభావానికి ప్రతీకగా 'ఐక్యతా నడక'లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నడక సంఘీభావం, పరస్పర గౌరవం ప్రాముఖ్యతను చాటిచెప్పింది. జాతీయ ఐక్యతపై దృష్టి సారించడంతో పాటు, శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను కూడా గీతం నొక్కి చెప్పింది. జాతీయ




సమగ్రత, వ్యక్తిగత శ్రేయస్సు కోసం, సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులు ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : సమగ్ర కుటుంబ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రఫీ కునేసా సూచించారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి సర్వేపై శిక్షణ కల్పించారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఇంటింటికి తిరిగి సర్వే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది సెలవులు పెట్టకుండా నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేస్ బాయ్, ఎంపీఓ విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కోసమే బీసీ కమిషన్ ఏర్పాటు

## నిరంజన్ బీసీ కమిషన్ చైర్మన్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కోసం ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాలతో నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలలో భాగంగా బీసీ కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని ఆడిటోరియంలో బీసీ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులతో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు.బీసీ కమిషన్ చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు రాయపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, లక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలోజరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు భారీగా పేరుకుపోయి స్థానిక సంస్థలలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం కోసం బీసీ కమిషన్ ఏర్పాటుచేసి ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కుల సంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరణ కోసం నిర్ణయించినట్లు తెలిపారు.త్వరలోనే రాష్ట్రంలో కుల గణన కార్యక్రమం సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా సేకరించిన అభిప్రాయాలు మేరకు ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించి బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేలా చర్యలు చెప్పడం ఉన్నట్టు తెలిపారు. బీసీ కమిషన్ బీసీల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటయింది అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అందేలా చేయడం కోసం బీసీ కమిషన్ కృషిచేయునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



క్రాంతి వల్లూరు మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం చేయడం కోసం కమిషన్ ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని బీసీలు సామాజిక ఎదుగుదల కోసం ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని కమిషన్ కు కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు తమ తమ అభిప్రాయాలను తెలిపి బీసీ సంక్షేమం కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఏం. నగేష్, మహ్మద్ హామీద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



గజ్వేల్ మేజర్ న్యూస్ : లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని,పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో విలేకరులతో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఎటుచూసిన ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలతో ప్రజలు రేవంత్ రెడ్డి పై మండిపడుతూ నిప్పులు చెరుగుతుతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలో ఎప్పుడు కూడా పోలీస్ డిపార్ట్మెంట్ రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయలేదని, అంతే కాకుండా సచివాలయాన్ని ముట్టడి దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల వలన పోలీసులు రోడ్డు మీదికి వచ్చి ధర్నాలు నిరసనలు చేయడం క సిగ్గుచేటు అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు ఇచ్చిన ఏక్ పోలీసు విధానం అమలు చేస్తామని పోలీసులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని, పోలీసుల భార్యలు కూడా రోడ్డుమీదికి వచ్చి ధర్నాలు చేయడం రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రశ్నించారు. గత పది నెలల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫీజు రీఎంబర్స్మెంట్ రాక విద్యార్థులు రోడ్డు నెక్కడం, గురుకుల పాఠశాలలో బ్యాడ్ లక్ పోస్టుల భర్తీ కోసం అభ్యర్థులు ధర్నాలు చేయడం, ఏఈఓ లు ఉద్యోగులు ధర్నాలు చేయడం, హైడ్రా మూసి భయంతో నిరుపేద ప్రజలు రోడ్ల మీదికి రావడం, గ్రూప్ వన్ విద్యార్థులు త్రిబుల్ ఆర్ నిర్వాసితులు రోడ్లనెక్కడం, ఇలా ఒకటి కాదు రెండు కాదు అన్ని వర్గాల ప్రజలు రోడ్లమీదకి వచ్చి ఆందోళన చేయవలసిన పరిస్థితి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని వంటేరు ప్రతాపరెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాలు, ప్రణాళికల రూపకల్ప లను విఫలం కావడం వల్ల తెలంగాణ రాష్ట్రం సమస్యల సుడిగుండంలో తేలి ఆడుతుందన్నారు.రోజుకో డ్రామా తో డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలు రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని, ఉపాధ్యాయులు, రైతు రుణమాఫీ కాక రైతు భరోసా రాక అన్నదాతలు ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు,.మసిపూసి మారేడు కాయ చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రేవ్ పార్టీ అనే కొత్త డ్రామాను తెరమీదికి తీసుకొచ్చి కెసిఆర్ కుటుంబాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతున్న తన్నీరు హరీష్ రావు, కేటీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేక పార్టీల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని ఒంటరి ప్రతాప్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని వంటేరు ప్రతాపరెడ్డి హెచ్చరించారు.

# చెక్ డ్యామ్ పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని లింగాపూర్ గ్రామంలో ధ్వంసమైన చెక్ డాం క్యాజ్ వే ని బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు గ్రామ రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. దెబ్బతిన్న కాజ్ వే మరమ్మత్తుల కోసం
ప్రతిపాదనలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు ఇరిగేషన్ డి ఈ ఈ శ్యామ్ తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో శాశ్వతంగా ఉండే విధంగా మరమ్మత్తులకు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. మద్దూర్ దూల్మిట్ట కొమురవెల్లి ఇరిగేషన్ ఏఈ ఈ డు రమేష్ సతీష్ శ్రీధర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎం మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా కమిటీ సభ్యులు బాల్ నర్సయ్య




కొండపాక మేజర్ న్యూస్.... నవంబర్ 7వ తేదీన మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో నిర్వహించే సిపిఐ ఎం మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు ఈ సమావేశానికి మూడో జి కనకాచారి అధ్యక్ష తన నిర్వహించారు మండల మూడవ మహాసభలు నిర్వహిస్తున్నామని వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు నాయకులు సన్నద్ధం కావాలని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు మండల పరిధిలో జరిగే స్థానిక సమస్యలపై చర్చించడం జరుగుతుందని ఒకటి రెండు తేదీలలో సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతాయని పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు మహాసభలకు ప్రజల సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు దేశవ్యాప్తంగా రైతాంగ పోరాట కార్మిక పోరాటాలను నిర్వహించిన ఘనత పాటికి దక్కుతుందని రాబోయే రోజులలో రాష్ట్రంలో రాష్ట్రంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కార్యకర్తలు నిరంతరం సైనికుల పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రవీంద్ర చారి కొమురవెల్లి కనకయ్య సురేందర్ గడ్డమీద ఐలయ్య కొమురయ్య నారాయణ జగపతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కనీస వసతుల అభివృద్ధికి కృషి

**బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి**

**సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు**



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. బుధవారం 3, 6, 8, 9 వార్డులలో సీసీ రోడ్ల పనులకు చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి వార్డులో కనీస సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధులు 50 లక్షలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా పరిశ్రమల గణ వ్యర్థాల కాల్చివేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎన్రిచ్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా తరలించి పెద్ద ఎత్తున రసాయన ఘన వ్యర్థాలను కాల్చివేశారు.దీంతో పెద్ద ఎత్తున నల్లని దట్టమైన పొగలు వాతావరణం లో చేరి స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. పట్టపగలే ఘన వ్యర్థాలను తగలబెట్టడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యం ద్వారా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వాపోతు.. సంఘటనకు బాధ్యులైన వ్యక్తులపై మున్సిపల్ అధికారులు తగ్గిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రహదారి భద్రత జీవితానికి రక్షణ జిల్లా కలెక్టరుమను చౌదరి

**- ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలి సిపి. అనురాధ - నియమ నిబంధనలు పాటించాలి- రోడ్లు జాగ్రత్తగా దాటాలి - ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి - ఆర్టీసి బస్సులను రోడ్డు పక్కనే అపాలి - రహదారికి నిర్దేశిత దూరంలో వైన్ షాపులు ఉండాలి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రహదారి భద్రత జీవితానికి రక్షణ అని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను అన్నారు. బుధవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ తో సంబంధిత శాఖల అధికారులతో డిస్టిక్ లెవెల్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశ నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర ఇతర అన్ని రకాల రహదారులలో ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారించేందుకు తగు భద్రత చర్యలను తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ వారితో కలిసి ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు





జిల్లాలోని జాతీయ రహదారులు , ఇతర ప్రధాన రహదారులను కలిపే ప్రాంతాలలో ఆయా శాఖల రహదారులను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు లేని వద్ద కచ్చితంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారుల్లో ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. గుంతలను పూడ్చాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాలలో వాహనదారులు ఇబ్బంది పడకుండా డైవర్షన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, రాజీవ్ జాతీయ రహదారిపై బ్లింకింగ్ లైట్లు అన్ని పనిచేసేలా చూడాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను కత్తిరించి తొలగించాలని అన్నారు. దుద్దెడ, కుకునూరుపల్లి, గౌరారం, వంటిమామిడి గ్రామాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా రెయిలింగ్ సీడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనల మేరకే రహదారుల నుండి నిర్దేశిత దూరం పాటించి వైన్ షాప్ లు ఉండేలా చూడాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ప్రయాణికులు దిగడానికి , ఎక్కడానికి ఆర్టీసీ బస్సులను కచ్చితంగా రోడ్డుకు ప్రక్కననే ఆపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు సిపి.అనురాధ ప్రయాణికులు వాహనదారులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండడం మూలంగా రహదారి ప్రమాదాలను నివారించవచ్చని సిపి అనురాధ మాట్లాడుతూ అన్నారు .పోలీస్ శాఖ వారు సూచించే నియమ నిబంధనలను డ్రైవర్లు తప్పక పాటించాలని అన్నారు. రోడ్లను దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రయాణికులకు, వాహనాలు నరిపేట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుటకు అందరు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలలో గల యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. మద్యపానం, ధూమపానం ఇతర డ్రగ్స్ కు అలవాటయినా ప్రజలను గుర్తించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల డి అడిక్షన్ సెంటర్కు పంపి చికిత్స అందించాలని అన్నారు. మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రలితాలపై



ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.

సిద్దిపేట సబ్ జైల్లో లో ఖైదులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారికి కలిగిన హక్కులు, న్యాయ సహాయం తదితర అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి కొండలరావు, ఏసీపిలు మధు, పురుషోత్తం, సతీష్, సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, మురళి, కోర్ట్ మానిటర్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, జైల్స్, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడండి

**గుండన్నపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆందోళన**
**నల్ల పోచమ్మ ఆలయ భూమిని కబ్జా చేస్తున్న దళారులు**
**దశాబ్దాలుగా అదే భూమిలో నల్ల పోచమ్మకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు**




గజ్వేల్ మేజర్ న్యూస్ :–గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గుండన్న పల్లి గ్రామస్తులు తమ గ్రామ నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడాలని బుధవారం ఆందోళన చేశారు. గ్రామానికి చెందిన చీదరమైన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని నల్ల పోచమ్మ ఆలయానికి విరాళంగా ఇచ్చిందన్నారు. దశాబ్దాలుగా తిరుపతమ్మ వంశస్థుల నిర్ణయం మేరకు నల్ల పోచమ్మ గ్రామ దేవతను అదే భూమిలోని ఉడుగు చెట్టు కింద ఏర్పాటు చేసి పూజలు చేస్తూ ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకుంటున్నామన్నారు. ఇటీవల కొందరు దళారులు తిరుపతమ్మ భూమిని కరీంనగర్ కు చెందిన విద్యాసాగర్ కు విక్రయింపజేశారని, నల్ల పోచమ్మ ఆలయ భూమి కూడా తిరుపతమ్మ విక్రయించిందంటూ దళారులు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. 100 సంవత్సరాల నుండి తిరుపతమ్మ కు చెందిన భూమిలోనే నల్ల పోచమ్మ పూజించుకుంటున్నామని భూమిని విక్రయింపజేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు కూడా తెలుసని, వారు కూడా ఇక్కడ పూజలు చేశారని చెప్పారు. తిరుపతమ్మ భూమి ఇచ్చిన కారణంగా ఆలయాన్ని పటిష్టంగా నిర్మించడం కోసం బేస్మెంట్ వరకు ఆలయ పనులు జరిగాయని, దళారులు వెంకటయ్య, వెంకటేశ్వరరావు, వేణు నల్ల పోచమ్మ భూమిని కబ్జాచేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బుధవారం గజ్వేల్ సిఐ నల్ల పోచమ్మ ఆలయంలో ఉన్న ప్రదేశం కి వచ్చి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశారని, ప్రజా ప్రతినిధులు, నాయకులు నల్ల పోచమ్మ గ్రామ దేవత భూములను కాపాడాలని మాదగారి కుమార్, రంగయ్య, ఫణిందర్రావు, హనుమంత్ భీములు హనుమంత్, సాయిలు ఇతర గ్రామస్తులు కోరుతున్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించాలి

## -శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

బెజ్జంకి,సూర్యన్యూస్: నవంబర్ 6న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎన్యూమరేటర్లను అదేశించారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక,సర్వే ఉద్దేశం,వివరాల నమోదులో ఎన్యూమరేటర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసిల్దార్ సూచనలు చేశారు.ఎంపీడీఓ ప్రవీన్,ఎంపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు హజరయ్యారు.



# విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీవీపీ ఆరోపణ

చేగుంట :మేజర్ న్యూస్: స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లు ప్రభుత్వ బిక్ష కాదని, అవి విద్యార్థుల హక్కులని, వాటిని సాధించేందుకు ఉద్యమిస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేగుంటలో ఏబీవీపీ నేతృత్వంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తెలంగాణ ప్రజలకి అన్యాయం జరుగుతుందని, ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలకులు విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యానికి గురిచేసారని, ఆ బాటలోనే ప్రస్తుత పాలకులు వెళ్లడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి గతంలో కంటే తక్కువ నిధులను కేటాయించడం, ఆరంగంపై వారికున్న చిత్త శుద్ధి తెలుస్తుందన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యను చదవాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్కాలర్షిప్ లు కూడా విద్యార్థులకు ఇప్పటికీ అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలుపుతుందన్నారు. 7500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 15 లక్షల మంది పేద విద్యార్థులు ఈ పథకాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఎప్పటికప్పుడు చెల్లిస్తేనే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు వీలవుతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. వెంటనే నిధులను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రతి ఉద్యోగికి చేరిన రోజే ఉద్యోగ విరమణ తేదీ తెలుస్తుంది

**హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మల్లేశం**



చేగుంట మేజర్ న్యూస్:ప్రభుత్వ ఉద్యోగంలో చేరే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ పొందే తేదీ కూడా తెలుస్తుందని హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మల్లేశం అన్నారు. చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు ఈశ్వరయ్య ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యత లో ఉన్నప్పుడు తాను చేసిన సేవలు గుర్తింపునిస్తాయి. ఏ ప్రాంతంలో ఉద్యోగ చేసిన తన బాధ్యతలు విస్మరించకుండా, నిర్వర్తించి ప్రజల చేత మన్నిక పొందడమే అదృష్టంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగంలో అనేక ఇబ్బందులకు, పని పత్తిడికి గురికావాల్సి వస్తుందన్నారు. తమ డిపార్ట్మెంట్లో తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్న ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెయ్యి మంది ఉద్యోగుల పనిని 300 మంది సిబ్బంది చేయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టి పెట్టి తగినంత సిబ్బందిని నియమిస్తే ప్రజలకు, రైతులకు మరింత సేవ చేసి అవకాశం కలుగుతుంది అన్నారు. చేగుంటలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు పర్యవేక్షకులుగా పనిచేసి, పదవీ విరమణ పొందుతున్న ఈశ్వరయ్య అభినందనీయుడన్నారు. తన పని తాను చేసుకుంటూ పై అధికారులు చెప్పిన పనులను చక్కబెడుతూ, అందరి మన్ననలు పొందుతూ, 39 సంవత్సరాలు నిర్విరామంగా సేవలందించిన ఈశ్వరయ్య పదవీ విరమణ పొందడం వల్ల తమ శాఖ సిబ్బందికి మరింత భారం పడుతుందని అన్నారు. పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబానికి, సమాజంలో నీ పేద ప్రజలకు సేవలందిస్తూ మరింత గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మార్కెటింగ్ అధికారి యాదయ్య, సంగారెడ్డి జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మాధురికా, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సునీల్ ,మెదక్ మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇంఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు, బస్తీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్, పలువురు నాయకులు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అధికారుల సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ ఎంసీ మూసాపేట సర్కిల్ 23 డిప్యూటీ కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర రావు ఈనెల 31న పదవీ విరమణ పొందు తున్న సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు తో కలిసి వారిని శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడుతూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు అభినందనీయమని తెలిపారు. ఉద్యోగ జీవితం నుంచి విరమణ పొందినప్పటికీ సామాజిక సేవలను కొనసాగించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని కోరారు. ఈ మేరకు జీవితకాలంలో కుటుంబ సభ్యులతో శేషజీవితాన్ని ఆనందంగా గడపాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ రావు, అంజి గౌడ్, సుశీల్ కుమార్, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4న మూసి బాధితుల అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం



**- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :మూసి బాధితుల సమస్యల శాశ్వత పరిష్కరానికి నవంబర్ 4 న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూసి నది పరివాహక ప్రాంతాల్లో అనేకమంది బడుగుబలహీనవర్గాలవారు అనేక దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని, ఇళ్ళు కట్టుకొని కూలినాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. మూసి నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చితే వారు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ దూకుడుతో మూసి బాధితులు అనేకమంది తీవ్ర భయాందోళనకు గురౌతున్నారని చెప్పారు. శాశ్వత పునరావాసం కల్పించాకే మూసి బాధితుల ఇళ్ళు కూల్చాలని డిమాండ్ చేశారు. డిపిఆర్ ప్రాజెక్టు రిపోర్ట్ తక్షణమే విడుదల, మూసి నది ప్రక్షాళనకు సమగ్ర అధ్యయనం, నిపుణుల సలహాలు సూచనలు, మూసి ప్రక్షాళనపై అఖిలపక్ష కమిటీ వేయడం వంటి డిమాండ్లపై ఈ అఖిలపక్ష సమావేశంలో చేర్చించి తీర్మానాలు చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతామని చెప్పారు. ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలతోపాటు ఇతర జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలు కూడా పాల్గొని తమ పార్టీల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు అందిస్తారని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు.

# నత్తనడకన సాగుతున్ననాలా పైప్ లైన్ పనులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆర్ టి సి క్రాస్ రోడ్స్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నుండి ఎ స్ ఆర్టీ ప్రధాన దారి పై మొదలై నూతన కచ్చానాల పైప్ లైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, దాని ద్వారా స్థానికులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటునట్లు వస్తున్న ఫిర్యాదుల మేరకు బుధవారం జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ మరియు వాటర్ వర్క్స్ అధికారులతోలి కలిసి పనులు జరుగుతున్న ఏరియాలో కార్పొరేటర్ ఏ.పావని పర్యటించారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పైప్ లైన్ నిర్మాణం పనుల్లో ఏర్పడ్డ అంతరాయానికి కారణాలను పరిశీలించారు.పలు చోట్ల పైప్ లైన్ ఏర్పాటులో భాగంగా స్థానికుల ఇళ్లకు మంచి నీటి సరఫరా లో నిలిచిపోవడం పై కార్పొరేటర్ గారికి అందిన ఫిర్యాదులపై స్పందించి, సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న పలువురికి వెంటనే మంచినీటి పైప్ లైన్ లను క్రమబద్ధీకరించి, ఏథావిధిగా సరఫరా కొనసాగేలా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో
బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఇంజనీర్ గీత, ఏ ఈ, అబ్దుల్ సలామ్,వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ రెడ్డి మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, మల్లేష్ వారి సిబ్బంది మరియు బీజేపీ డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్ సీనియర్ నేతలు శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు,సత్తి రెడ్డి, శంకర్, సంజీవ్ రెడ్డి,సాయి కుమార్,జ్ఞానేశ్వర్, ఆనంద్ రావులి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

**పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చిన స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఆదర్శ డివిజన్ గా లింగోజీగూడ డివిజన్ ను తీర్చి దిద్దడమే తన లక్ష్యమని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ లో బుధవారం ఉదయం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి రాజశేఖర్ రెడ్డి డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లింగోజిగూడా అంబేద్కర్ చౌరస్తా నుంచి గ్లోబల్ హాస్పిటల్ వరకు గ్లోబల్ నుంచి సత్య సాయి టెంపుల్ మీదుగా రోడ్ కనెక్టింగ్ నూతన రోడ్డు, గ్రీన్ పార్క్ కాలనీ ప్రధాన మెయిన్ రోడ్ కి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎస్ ఎన్ డీ పీ పనుల ప్యాచ్ వర్క్స్ పూర్తి చేయడంతో పాటు సరూర్ నగర్ చెరువు ఇన్ లెట్, ఔట్ లెట్ లాలో ఉన్న పూడికను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మెగా ఫంక్షన్ హాల్ వద్ద నాలా మీద నిర్మించిన రోడ్డు చిన్నగా ఉంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని నాలా బ్రిడ్జిని వెడల్పు చేయాలని కోరారు.వీటితో పాటు పలు సమస్యలను కార్పొరేటర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం తో పాటు రోడ్ల మరమత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్పొరేటర్ తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్బి నగర్ డిసి సేవా ఇస్లవత్ , ఏ ఎం హెచ్ ఓ నగేష్ నాయక్, డీ ఈ కార్తీక్, ఏ ఈ విజయ్ కుమార్, నాయకులు ప్రవీణ్ రెడ్డి,సుధీర్ రెడ్డి , గౌస్, నరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వాల్లో బిజెపి చరిత్ర సృష్టించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లోని రాజమహల్లా బస్తి, బూత్ నెంబర్ 2 లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురికి బిజెపి సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. దేశం కోసం, ధర్మ పరిరక్షణ కోసం బిజెపి సభ్యత్వాన్ని ప్రజలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు ఓబీసీ స్టేట్ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్,పందిర్ల ప్రసాద్ , నర్సింగ్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు మల్లేష్, సుధాకర్ ,నర్సింగ్ గౌడ్ ,అర్జున్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో దీపావళి వేడుకను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థు లు దీపావళి విశిష్టతను గురించి నాటిక, నాట్యం, ఉపన్యాసం ద్వారా తెలియజేశారు. శ్రీమతి శిరీష విద్యార్థులను ఉద్దేశించి కాలుష్య రహితంగా దీపావళి జరుపుకోవాలని, మతాబులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని విద్యార్థులకు సందేశం తెలియజేశారు.





మా కష్టమార్లకు & శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ప్రొ॥ అజ్‌మొద్దిన్
గ్రా॥ మహబత్‌పూర్, మం॥ రాయికోడ్
సెల్: 8573438804
యం.ఆర్ ఫర్టిలైజర్
సీడ్స్ & పెస్టిసైడ్స్
గ్రా॥ మహబత్‌పూర్, మం॥ రాయికోడ్ చౌరస్తా, జి॥ సంగారెడ్డి




కస్టమర్లకు మా శ్రేయోభిలాషులకు
శుభప్రదమైన దీపావళి రోజున మీ అందరికి
సుఖశాంతులు , ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ
దీపావళి
శుభాకాంక్షలు
ప్రొ॥ కె. రవి కుమార్ పాటిల్
గ్రా॥ రాయిపల్లి , మం॥ రాయికోడ్ ,
సెల్: 81067 66822
శ్రీ ఆత్మలింగ ఫర్టిలైజర్స్
సీడ్స్ & పెస్టిసైడ్స్
రాయికోడ్ చౌరస్తా , జిల్లా సంగారెడ్డి.




మా కష్టమార్లకు & శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ప్రొ॥ టి. గోపాల్
గ్రా॥ శంషోద్దిన్‌పూర్, మం॥ రాయికోడ్
సెల్: 9866991171
రామక్రిష్ణ ఫర్టిలైజర్
సీడ్స్ & పెస్టిసైడ్స్
రాయికోడ్ చౌరస్తా, జి॥ సంగారెడ్డి




మా కష్టమార్లకు & శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ప్రొ॥ క్రిష్ణ
గ్రా॥ మహబత్‌పూర్, మం॥ రాయికోడ్
సెల్: 9440087233
లక్ష్మి ఫర్టిలైజర్
సీడ్స్ & పెస్టిసైడ్స్
రాయికోడ్ చౌరస్తా, జి॥ సంగారెడ్డి




పెద్ద శంకరంపేట మండల ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
సూర్య దిన పత్రికకు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కీ॥ శే॥ విగ్రాం రామగౌడ్
గీత మాజీ చైర్మెన్ పెద్దశంకరంపేట
విగ్రాం శ్రీనివాస్ గౌడ్
కాంగ్రెస్ పార్టీ నాయకులు
మాజీ యంపిపి పెద్దశంకరంపేట




సూర్య దిన పత్రిక 17 వసంతాలు పూర్తి చేసుకొని 18 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా
సూర్య యాజమాన్యానికి హార్థిక శుభాకాంక్షలు
పాఠకులకు , బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
దీపావళి & కార్తీక పౌర్ణమి
శుభాకాంక్షలు
మద్దెల రాజు
నక్క రాములు
8885995471, 8106995471
సత్తు అఖిల్ రెడ్డి
పెద్దకుర్మ కర్ణాకర్
మద్దెల రాజేశం
చీమల రాములు
9966565740, 9493142446
బి.నర్సింహ్మా రెడ్డి
పరస ఆశయ్య
ఎర్రోల్ల కుమార్
9177145793
బోనాల నవీన్
8790373661
సారగోని నవీన్ గౌడ్




పెద్ద శంకరంపేట మండల ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
సూర్య దిన పత్రికకు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ॥ సురేష్ కుమార్ షెట్కర్
జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు
డా॥ శ్రీ ॥ పట్లోళ్ళ సంజీవరెడ్డి
నారాయణఖేడ్ శాసన సభ్యులు
ఆర్. ఎన్. సంతోష్ కుమార్
మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
పెద్ద శంకరంపేట